<u>ప్రచార డయారి – 15 ఏప్రిల్, 2014</u>

**అరుణ్ జైట్లీ**

**(ప్రతిపక్ష నేత, రాజ్యసభ)**

## కాంగ్రెస్ పార్టీ యొక్క కొత్త నినాదము: "నేను కాదు అమ్మ"

ఒక ప్రముఖ న్యూస్ ఛానల్ నిన్న వారి ట్రాకర్ అభిప్రాయ సేకరణ ఫలితాలను ఇచ్చింది. ఈ పోల్ ప్రకారం 275 సీట్లు యొక్క సంపూర్ణ మెజారిటీ ఎన్.డి.ఎ.కు లభిస్తాయని బిజెపికి 226 సీట్లు వస్తాయని చెప్పినది.ఎన్.డి.ఎ కు సంపూర్ణ మద్దతు ఇచ్చిన మొదటి అభిప్రాయ సేకరణ ఇదే. ఈ పోల్ ఇప్పుడు ఉన్న ధోరణిని పసిగట్ట గలిగినది అని నా నమ్మకం. పోలింగ్ తేదీ ప్రతి దశలో సమీపిస్తుండగా, ప్రజాదరణ స్పష్టముగా కనపడుతున్నది. దీనిలో రెండు స్పష్టమైన అంశాలు ఉన్నాయి, కాంగ్రెస్ పై కోపం మరియు నరేంద్ర మోడీపై ఆశ కనపడుతున్నాయి. నా సొంత అభిప్రాయం ఏమిటంటే ముందంజలో ఉన్నవారికి ఇప్పటికన్నా అసలైన ఎన్నికలలో ఇంకా ఎక్కవ స్థానాలు లభిస్తాయని నా అభిప్రాయం.

కాంగ్రెస్ మరింత కుదించుకు పోయిన పలితముగా, దాని ప్రచార పలితాలు శూన్యం అయినాయి. ప్రచారం కూడా చాలా గందరగోళముగా మరియు అయోమయంగా ఉంది. సందేశం స్పష్టంగా లేదు. నిన్న కాంగ్రెస్ పార్టీ తన దారిని మార్చింది. రాహుల్ గాంధీ ప్రచారం మరియు దీనితో పాటు ప్రకటనలను తగ్గించారు. కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనీయా గాంధీ ముందు నుండి నాయకత్వము వహించడానికి సిద్ధపడారు. ఆమె అన్ని చానెళ్లలో సమయాన్ని కొనుక్కొని తమ ప్రసంగాన్ని దేశ ప్రజలకు వినిపించారు.

నిరాశ స్పష్టముగా కనపడుతుంది. ప్రసంగాలు, ఇంటర్వ్యూ, రాజకీయనాయకులకు పత్రికా సమావేశాలను ఎల్లప్పుడూ మీడియా కవర్ చేస్తుంది. కాంగ్రెస్ అధ్యక్షురాలు తన ప్రసంగాన్ని ప్రజలకు వినిపించేందుకు టీవీ చానల్ లో సమయం కేటాయించమని అడగాల్సిన అవసరం లేదు. పార్టి యొక్క ప్రధాన ప్రసారకుడిగా కుమారుడు నుంచితల్లికి మార్చడం అన్నదే దీని ముఖ్య ఉద్దేశం అనిపిస్తుంది. రాహుల్ గాంధీ ప్రసంగాలు విపలమైన దాని వలన రాహుల్ గాంధి పై నమ్మకం తగ్గిన విషయాన్ని ఇది చెప్పుతున్నది. ఎన్నికల ప్రచారం చివరి దశలో ఉన్నప్పుడు ఇటువంటి సందేశాలు పెద్దగా ఉపయోగ పడవు. ధరల పెరుగుదల, ఆర్థిక పరిస్థితిని సర్రిగ్గా నిర్వహించక పోవడం, అవినీతి, ప్రధాన మంత్రి కార్యాలయం విలువ తగ్గింపు లాంటివి 'భారతీయత' లేదా 'హిందుస్తానియత్'లో భాగం కాలేవు. ఈ సందేశం క్లిక్ కాదు. టీవిలో నిన్న సోనీయా గాంధీ ప్రసంగంలో కాంగ్రస్ పార్టి యొక్క కొత్త నినాదం "నేను కాదు అమ్మ" అన్న ఒక్క విషయమే నాకు అర్థము అయినది.